

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 154 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 05, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# విజయ.. కేతనం!


● దడ పుట్టించిన దళపతి ● తమిళనాడు ఎన్నికల్లో తలుక్కున మెరిసిన విజయ్ ● తమిళనాడు ఎన్నికల్లో కొత్త చరిత్ర ● నూతన నాయకత్వాన్ని బలపరిచిన తమిళనాడు ప్రజలు ● ఆరు నెలల్లోనే ప్రభంజనం సృష్టించిన సినీ హీరో విజయ్ ● కేంద్ర ప్రభుత్వం దాడులను తట్టుకొని నిలబడ్డాడు ● సింగిల్ గా పోటీ చేసి విజయం సాధించాడు ● తమిళనాడు గెలుపు దేశంలో నూతన ఒరవడిని సృష్టించింది ● దళితుడు ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకోవడం ఉన్నత చరిత్ర ● హంగులు లేవు ఆర్భాటాలు లేవు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశీస్సులతో గెలిచాడు ● తమిళనాడు రాజకీయాలను ఒక్కసారిగా శాసించిన విజయ్ ● కొత్తతరం రాజకీయాలకు మార్గదర్శకంగా నిలిచాడు : డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించబడిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు చరిత్ర స్థాయిలో నిలిచిపోనున్నాయని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. ఆరు నెలల క్రితమే నూతన పార్టీ పెట్టుకొని రాష్ట్ర రాజకీయాలను శాసించేంతగా ఎదిగి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన టీవీకే పార్టీ అధ్యక్షుడు జోసఫ్ విజయ్ చరిత్రలో నిలిచిపోయారని అభినందించారు. దేశ పరిస్థితులను గమనిస్తూ అంచనా వేయాల్సిన సందర్భంలో తమిళనాడులో రాజకీయంగా నిలబడడమే పెద్ద గగనమని చెప్పుకోవాల్సి ఉంటుండగా ఏకంగా తమిళనాడు రాజకీయాలను శాసించి సీఎం పీఠాన్ని దక్కించుకొని తన విలువ ఏమిటో నిరూపించిన దళిత క్రైస్తవ బిడ్డపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తుందని గర్వపడ్డారు. నూతనత్వంతో కూడుకొనిన రాజకీయాలు దేశానికి ఎంతో అవసరమని విజయ్ నిరూపించిన తీరు అమోఘమని అభినందించారు. ప్రస్తుతం దేశంలో యువతకు రాజకీయ

- మిగతా 2లో..



## సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు... రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ

సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ

జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

10 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పథకానికి ఎసరు పెడుతున్నారని విమర్శ

విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక




7

## కరీంనగర్ లో దొంగల బీభత్సం

కొన్ని నిమిషాల ముందు తాను అదే ప్రాంతంలో ఉన్నానన్న బండి సంజయ్

కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో కాల్పుల ఘటన

దోపిడీ యత్నాన్ని అడ్డుకోవడంతో సిబ్బందిపై దుండగుల దాడి

ఈ ఘటనలో సేల్స్ మేనేజర్ సహా పలువురు ఉద్యోగులకు గాయాలు

ఘటనపై కేంద్ర సహాయ మంత్రి ద బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి

నిందితుల కోసం పోలీసుల గాలింపు, సీసీటీవీ పుటేజ్ పరిశీలన



7

## పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు

2

## తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత

రాజకీయ చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరమన్న కవిత

ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత

ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య?



2

## కేరళలో కాంగ్రెస్ గెలుపు..

తాను చేసిన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ రేవంత్ రెడ్డి ట్వీట్

తన ప్రచారం సందర్భంగా ప్రజలు ఎంతో అభిమానం చూపించారన్న రేవంత్ రెడ్డి

తెలంగాణ, కేరళలు ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగిన రాష్ట్రాలని వ్యాఖ్య

కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికారన్న సీఎం

**కేరళ, జై భీమ్ న్యూస్**



కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. తాను కేరళలో ప్రచారం చేసిన ఫొటోలను కూడా పంచుకున్నారు. కేరళలో యూడీఎఫ్ కూటమి అసాధారణ, స్ఫూర్తిదాయకమైన విజయం సాధించిందని పేర్కొన్నారు. ఇందుకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారకులు అంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలకు కూడా అభినందనలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ఎంతోమంది యూడీఎఫ్ మద్దతుదారులు, కేరళ ప్రజలు తనపై ఎంతో అభిమానం చూపించారని గుర్తు చేసుకుని రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధిని విశ్వసిస్తాయని పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా దశాబ్ద కాలం పాటు అన్యాయాన్ని ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికాయని అన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రగతిశీల పాలన, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. యూడీఎఫ్‌ను కేరళ ప్రజలు ఆదరించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ అన్నారు. ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు.

## రేషన్ బియ్యం తక్కువ ఇస్తున్నారా,డీలర్ మీతో దురుసుగా ప్రవర్తిస్తున్నారా?



**ఢిల్లీ 04/మే /2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వం పేదల కోసం పంపే రేషన్ సరుకులు మీ హక్కు. డీలర్ మీకు చేసే 'సాయం' కాదు. ఒకవేళ డీలర్ అక్రమాలకు పాల్పడితే అతని లైసెన్స్ రద్దు చేయించే అధికారం మీకు ఉంది. (వాస్తవాలు): జాతీయ ఆహార భద్రతా చట్టం ( ఎన్ ఎఫ్ ఎస్ ఏ ): ఈ చట్టం ప్రకారం ప్రతి కార్డ్ హోల్డర్ నిర్ణీత పరిమాణంలో, నిర్ణీత ధరకే (లేదా ఉచితంగా) సరుకులు పొందే చట్టబద్ధమైన హక్కు కలిగి ఉంటారు. తూకంలో తేడా: 100 గ్రాములు తక్కువ ఇచ్చినా అది నేరమే. షాపులో కచ్చితంగా ఎలక్ట్రానిక్ తూకం యంత్రం ఉండాలి మరియు అది మీకు కనిపించేలా ఉండాలి. (పరిష్కారం): 1. తూకం తనిఖీ: డీలర్ తూకం వేసినప్పుడు మీకు అనుమానం వస్తే, అక్కడే ఉన్న వేరే వస్తువుతో సరిచూసుకోమని అడగండి. డీలర్ నిరాకరిస్తే అది చట్టవిరుద్ధం. 2. టోల్ ఫ్రీ నంబర్ (1967): తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రేషన్ సమస్యల కోసం 1967 అనే టోల్ ఫ్రీ నంబర్ ఉంది. బియ్యం ఇవ్వకపోయినా లేదా లంచం అడిగినా వెంటనే ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి. 3. తహసీల్దార్ (ఎం ర్ ఓ) కి ఫిర్యాదు: మీ మండల పరిధిలోని తహసీల్దార్ రేషన్ షాపులపై పర్యవేక్షణ అధికారి. వ్రాతపూర్వక ఫిర్యాదు ఇస్తే వారు షాపును తనిఖీ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుంది. 4. సోషల్ ఆడిట్: గ్రామ సభల్లో లేదా వార్డు మీటింగుల్లో రేషన్ షాపు పనితీరుపై నిలదీయండి. డీలర్ ప్రవర్తన సరిగ్గా లేకపోతే సామూహికంగా సంతకాలు చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయండి.

## పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు



**వరంగల్, 04 మే 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంగా ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. హన్మకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి, అదనపు కలెక్టర్ రవి హాజరై జిల్లాలో కొనుగోలు పరిస్థితులను వివరించారు. మంత్రులు వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పిపిసి కేంద్రాలకు ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా, అందులో 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి మాత్రమే కొనుగోలు పూర్తైంది. మిగిలిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, హమాలీలు, రవాణా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన వరి నాణ్యత దెబ్బతినకుండా వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు వాతావరణ హెచ్చరికలు నిరంతరం అందేలా కొనుగోలు కేంద్రాల ద్వారా సమాచారం చేరవేయాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పెలిన్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. అలాగే తీవ్ర ఎండలు మరియు వర్షాల నేపథ్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపులు, వర్షాల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని భద్రతా సూచనలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్పాయి జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్‌ల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాల్సిందిగా, లారీల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులు విక్రయించిన ధాన్యం వివరాలను ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సీఎంఆర్ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో వాతావరణ సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించడంతో పాటు కొనుగోలు కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో రోజుకు 10 వేల క్వింటాలకుపైగా ధాన్యం సేకరించే కేంద్రాలను తహసీల్దార్లు పర్యవేక్షించాలనీ, మిగతా కేంద్రాలను జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు, నోడల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా మక్కల కొనుగోళ్లను కూడా వేగవంతం చేయాలని, మక్కల రవాణా, గోదాములలో నిల్వ ప్రక్రియ సాఫీగా సాగేందుకు సమన్వయం కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వాజీద్ అలీ, డిఎం సివిల్ సప్లై మహేందర్, డీసీవో సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అకాల వర్షాలు, రవాణా సమస్యల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది.

# విజయ కేతనం

మొదటి పేజీ తరువాయి

అవకాశాలు దక్కాలని యువత రాజకీయాల్లో రాణించడం వల్ల దేశ భవిష్యత్తును కాపాడే వాళ్ళు అవుతారని దానికి చక్కటి నిదర్శనంగా తమిళనాడు నూతన సీఎం విజయ్ నిలుస్తుండడం ఆనందదాయకమన్నారు.కేంద్ర ప్రభుత్వం లాంటి రాజకీయ పార్టీని తట్టుకొని నిలబడడం మామూలు విషయం కాదని గుర్తు చేశారు. ఒకవైపు కుటుంబంలో కలహాలు మరోవైపు ఆర్థికపరమైన దాడులు ఇంకోవైపు ఐటి, ఈడి దాడులు ఒక్కొక్కటి విజయ్ ని ఉక్కిరిబిక్కిరి చేయగా ఎక్కడ మొక్కవోని విశ్వాసంతో నిలబడ్డాడే తప్ప కేంద్ర ప్రభుత్వానికి గాని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి గాని తలోగ్గిన సందర్భాలు లేవన్నారు.ఒంటరిగానే రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకొని ఒంటరిగానే పోటీ చేస్తానని ముందస్తుగానే చెప్పి ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన ఘనుడిగా నిలిచిపోయిన తీరు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమైన ఆదర్శమన్నారు.రాష్ట్ర ప్రజలను ఆకర్షించడం కోసం తను ఎంచుకున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో బలమైన విశ్వాసాన్ని చేకూర్చాయని బలంగా విశ్వసించిన ప్రజలందరూ టీవీకే పార్టీపై వాళ్ళ విశ్వాసాన్ని కనపరిచి బలమైన మెజారిటీతో గెలిపించినారని చెప్పుకోవాలన్నారు.తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్ లాంటి నాయకుని ఓడించడం అంత సులభతరం కాకపోయినప్పటికిని ప్రజల విశ్వాసాన్ని కూడబెట్టుకోవడంలో విజయ్ అత్యంత ఆకర్షవంతంగా నిలిచారని చెప్పుకోవాలన్నారు.కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని చేత పట్టుకొని ప్రచారంలో నిలిచినందునే తమిళనాడు ప్రజలు విజయ్ జోసఫ్ ను బలపరిచారని తెలిపారు.మొదటిసారి ఎన్నికల్లో నిలబడుతున్నప్పుడు ఎంత ప్రతిభ కలిగిన నాయకుడి పైన నైనా చాలా తక్కువ అంచనాలతో కూడిన ప్రభావాలు కనిపిస్తాయని అలాంటిది విజయ్ విషయానికి వచ్చేసరికి ఏకంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే శక్తి సామర్థ్యాన్ని కూడబెట్టుకోవడం తమిళనాడు రాజకీయాల్లో చరిత్ర లాంటిదన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల కోసం సుభిక్షమైన పరిపాలనను అందించాలని జై భీమ్ సంస్థ యజమానిగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.ప్రజల విశ్వాసానికి నమ్మకంగా ప్రజలు బలపరిచిన నాయకునిగా దీటైన స్థాయిలో ప్రజాసేవను కొనసాగించి యువనేతగా ఎక్కువ కాలం రాజకీయాల్లో నిలదొక్కుకునే విధంగా ప్రజలు కట్టబెట్టిన ఉన్నతమైన అధికార పదవిని కాపాడుకోవాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలుపరిచిన విధానాలను టీవీకే పార్టీ అధినేత విజయ్ జోసెఫ్ పాటించడమే కాకుండా ప్రజల్లో ఇప్పుడున్న స్థాయి కన్నా గట్టి పునాదిని వేసుకోవాలని సూచించారు.ఎంత ఎదిగిన అంతలా ఒదిగి ఉండాలని సూచించిన భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలను సంపూర్తిగా పాటించాలని తెలిపారు.దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని గుర్తించి భారత రాజ్యాంగ రక్షణ కోసం తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తుకు చేశారు.ప్రజల మనోభావాలకు అనుకూలంగా నిలుస్తూనే గత ప్రభుత్వాలు ప్రజలకు చేసిన మేలు కన్నా అధికమైన మేలు ప్రజలకు చేయాలని మనస్ఫూర్తిగా కోరారు.ప్రజావిశ్వాసం ఎంత బలమైనదో తమిళనాడు రాష్ట్ర రాజకీయాలను విశ్లేషిస్తున్న ప్రతి ఒక్కరికి స్పష్టంగా అర్థమవుతుందన్నారు.ఎంతో ఉన్నతమైన పదవిని అధిరోహించబోయే ముందు పార్టీ గెలుపులో ఎంతటి కష్టాన్ని చూపించారో ప్రజాసేవలో కూడా అంతే కష్టాన్ని చూపించి ప్రజలకు అత్యంత చేరువయ్యే విధంగా ముందుకు సాగాలని కోరారు.దేశ ప్రజల భవిష్యత్తును నిర్ధారించే ఎన్నికలుగా తమిళనాడు ఎన్నికలను సరిపోల్చి చూడవచ్చునని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చూసిన అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోతుందని గుర్తుకు చేస్తూ తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లో అవినీతి అనేది దరిదాపుల్లోనికి రానివ్వకుండా పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు.ప్రజల ఆశీస్సులతో గెలిచినటువంటి టీవీకే పార్టీ ప్రజలను ఆదుకుంటుందని ప్రజలను ఆదరిస్తుందని ప్రజలను అభివృద్ధి పరుస్తుందని ప్రజలను అక్కున చేర్చుకుంటుందని పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు.ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ప్రభుత్వాల అన్నింటిలో అత్యంత శక్తివంతమైన ప్రజాసేవను టీవీకే పార్టీ చేస్తుందని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.




# గ్రామాలను బాలికలకు సురక్షిత కేంద్రాలుగా తీర్చిదిద్దాలి






### ఎంపీడీఓ సుమనవాణి పిలుపు
### కిశోర బాలికల కోసం స్నేహ సమ్మర్ క్యాంప్ ప్రారంభం
### భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
### అంగన్వాడీ, ఆశా సిబ్బంది కీలక పాత్ర

**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, 04 మే 2026 (జై భీమ్ న్యూస్)**


గ్రామాలను బాలికలకు సురక్షితమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు సమాజం మొత్తం కలిసికట్టుగా కృషి చేయాలని హసన్‌పర్తి ఎంపీడీవో సుమనవాణి పిలుపునిచ్చారు. సోమవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ సెమినార్ హాల్‌లో సెర్ప్––డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో కిశోర బాలికల కోసం నిర్వహిస్తున్న "స్నేహ సమ్మర్ క్యాంప్"పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమనవాణి మాట్లాడుతూ, సెర్ప్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా అమలవుతున్న ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా టీనేజ్ బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో బాలికలకు భద్రత కల్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డీఎస్‌డబ్ల్యూ సునీత మాట్లాడుతూ, బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యం, పోషకాహారం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే బాలికలు ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలికల విద్యకు ప్రాధాన్యత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలోనే వారికి సరైన మార్గదర్శకత్వం అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, విద్యతో పాటు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డీపీఎం పద్మప్రియ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల అభివృద్ధికి సెర్ప్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఫలితాన్నిస్తాయని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా బాలికల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. సెర్ప్ ఏపీఎం దాసరి నారాయణ మాట్లాడుతూ, మే 2 నుంచి జూన్ 10 వరకు కొనసాగుతున్న ఈ క్యాంప్‌ను కిశోర బాలికల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించామని తెలిపారు. ఆరోగ్యం, భద్రత, విద్య, జీవన నైపుణ్యాలు, సైబర్ భద్రత, కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఎస్ఐ దామెరుప్పుల దేవేందర్ మాట్లాడుతూ, బాలికల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, షీ టీమ్స్ ద్వారా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష మాట్లాడుతూ, బాలికలలో రక్తహీనత నివారణకు సరైన పోషకాహారం తీసుకోవడం అత్యవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంప్‌లో భాగంగా బాల్యవివాహాల నిర్మూలన, ఆరోగ్య అవగాహన, క్రీడలు, యోగా, స్మార్ట్‌ఫోన్ వినియోగం, సైబర్ భద్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శకం వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీలు దుర్గం అనురాధ, నరహరి, అరుణ, పద్మతో పాటు అధికారులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు. బాలికల భద్రత, ఆరోగ్యం, విద్య, వ్యక్తిత్వ వికాసం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ స్నేహ సమ్మర్ క్యాంప్ గ్రామీణ ప్రాంతాల్లో సానుకూల మార్పుకు దారి తీస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాఠశాల బస్సులు విద్యార్థుల రవాణాకు మాత్రమే

### చైర్పర్సన్ ఆకునూరి మురళి ఆదేశాలు

**హైద్రాబాద్, 04 మే 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో పాఠశాల బస్సుల వినియోగంపై తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ కఠిన నిర్ణయం తీసుకుంది. పాఠశాల బస్సులను విద్యార్థుల రవాణా మరియు విద్యా అవసరాలకే పరిమితం చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల బస్సులు వివాహాలు, వ్యక్తిగత కార్యక్రమాలు, ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు. ఈ విధమైన వినియోగం నిబంధనలకు విరుద్ధమేకాకుండా విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల బస్సులు కేవలం విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లడం, తిరిగి ఇంటికి చేర్చడం మరియు అవసరమైనప్పుడు విద్యా పర్యటనలు, అధికారిక కార్యక్రమాల కోసం మాత్రమే వినియోగించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్, కమర్షియల్ లేదా ఇతర విద్యేతర కార్యక్రమాలకు ఈ వాహనాలను ఉపయోగించరాదని కఠినంగా ఆదేశించారు. అలాగే పాఠశాల బస్సుల దుర్వినియోగం వల్ల భద్రత, బాధ్యత, ప్రభుత్వ వనరుల సమర్థ వినియోగంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని పాఠశాలలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ ఆదేశాల అమలుపై జిల్లా విద్యాశాఖాధికారులు (డిఈఓలు) పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా ఉల్లంఘనలు గమనించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. పాఠశాల యాజమాన్యాలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి, బస్సుల వినియోగంపై స్పష్టమైన రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల బస్సుల వినియోగంపై క్రమశిక్షణ తీసుకురావడంలో కీలకంగా మారనుంది.



AKUNURI MURALI, IAS (Retd)
Chairperson
Telangana Education Commission

3rd Floor, Rajiv Vidya Mission Building,
SCERT Compound, Basheerbagh,
Hyderabad-500 001.
Tel : (O) 040-29551536
E-mail:tectelangana@gmail.com

Lr. No.285/TEC/2026 Dt: 04/05/2026

Dear Giridhar garu,

Sub: Telangana Education Commission - Restriction on Use of School Buses for Non-Educational Purposes – Reg.
@@@

It has come to the notice of the Telangana Education Commission that Telangana Public School buses are being used for purposes other than student transportation, including for weddings and other non-educational activities.

In this regard, you are hereby instructed that Telangana Public School buses must be used strictly and exclusively for the purpose of picking up and dropping students to and from school and occasionally for official educational study visits. Under no circumstances should these vehicles be utilized for private, commercial, or any non-educational purposes.

Such misuse not only violates established norms but also raises concerns regarding safety, accountability, and proper utilization of public resources. You are requested to ensure strict compliance with this directive and to take necessary measures to prevent any recurrence of such practices.

Sincerely
Akunuri Murali
AKUNURI MURALI
IAS (Retd.)
Chairperson
Telangana Education Commission

To
Shri. S. Giridhar
Head of the School – Arutla TPS
Government of Telangana

Copy to:
1) DEO, Rangareddy
2) DEO, Nagarkurnool
3) Head Master TPS, Manchala,
4) Head Master TPS, Vangoor
5) Head Master TPS, Polkampally

# ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఘన ప్రారంభం







**ప్రజల సమస్యలకు వేదికగా నిలుస్తామని అధ్యక్షుడు ప్రభాకర్ హామీ**

**ఖమ్మం(జై భీమ్ న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా యూనియన్ కేంద్ర కార్యాలయం ఆధ్వర్యంలో ఖమ్మం బ్రాంచి ఆఫీస్‌లో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.గట్టయ్య సెంటర్‌లో మహారాష్ట్ర బ్యాంక్ భవనం రెండవ అంతస్తులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవాన్ని ప్రముఖ అతిథి పువ్వాళ్ల నాగేంద్రకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు టి. సంతోష్ చక్రవర్తి కూడా పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్‌ను ప్రజల సమస్యలకు వేదికగా మార్చి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఫస్సిద్దిన్, కార్యదర్శి వీఆర్‌కే వెంకటరాజు కేశిరాజు, జాయింట్ సెక్రటరీ సాల్మన్ శ్రీనివాస్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ వెంకటేశ్వర్లు, కోశాధికారి ప్రణీత్ కుమార్, ఈసీ మెంబర్ రావెళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నేలకొండపల్లి టీజేఎంయూ జిల్లా కార్యదర్శి వీరభద్రం, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్టేట్ ఈసీ మెంబర్ సామల ప్రవీణ్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, అపర్ణ, అశ్వారావుపేట ఉదయ్ రాఘవేంద్ర తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, ప్రధాన కార్యదర్శి ఎండీ ఫస్సిద్దిన్ జర్నలిస్టులకు మిఠాయిలు పంచిపెట్టారు. ప్రెస్ క్లబ్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, సామాన్య ప్రజల ప్రెస్ మీట్‌కు రూ.600, కమర్షియల్ కార్యక్రమాలకు రూ.1000 వసూలు చేయనున్నట్లు తెలిపారు. బాధిత ప్రజల సమస్యలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా పని చేస్తూ సమాజానికి సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# లాలాపేటలో పూలే విగ్రహం వద్ద ఐరన్ మెట్లు ధ్వంసం

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

లాలాపేట కార్తీక్ గార్డెన్ సమీపంలోని మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రేలింగ్, ఐరన్ మెట్లు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో విరిగిపోయాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాచారం అందుకున్న స్వేరోస్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యదర్శి కుమార్ షాను, తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనురుధ్ సోమవారం ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ--- సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలకు సరైన రక్షణ లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెట్లు పూర్తిగా ధ్వంసమవడంతో విగ్రహానికి పూలమాలలు వేసే పరిస్థితి కూడా లేకుండా పోయిందని తెలిపారు. "ఇప్పుడే మెట్లు విరిగాయి... రేపు విగ్రహం దెబ్బతింటే బాధ్యత ఎవరిది?" అంటూ అధికారులపై మండిపడ్డారు. అధికారులు వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఆధారంగా దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని, రేలింగ్ మరియు ఐరన్ మెట్లను తక్షణమే మరమ్మతు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాల వద్ద శాశ్వత భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతూ హెచ్చరించారు.

# మే 12 న వరంగల్ జిల్లా నర్సంపేట లో యంసిపిఐ (యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాల ముగింపు

**బహిరంగ సభ ను జయప్రదం చేయండి**
**ఓంకార్ భవన్ లో గోడ పత్రికల ఆవిష్కరణ**
**కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతే నేడున్న పరిస్థితుల్లో ఏకైక మార్గం**
**యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు**




**వరంగల్ జిల్లా నర్సంపేట 4/మే/2026 (జై భీమ్ న్యూస్)**

యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ హైదరాబాదు లో మే 12 వ తేదీన సాయంత్రం 4 గంల నుంచి వరంగల్ జిల్లా నర్సంపేట సిటిజన్ క్లబ్ ఆవరణలో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత, మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాల ముగింపు బహిరంగ సభ పెద్ద ఎత్తున జరుగుతుంది అని దీనికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి విద్యార్థి,యువత, మహిళా, కార్మిక కర్షక, మేధావులు యంసిపిఐ(యు) శ్రేణులు, కమ్యూనిస్టు ఐక్యత శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలి రావాలని ముద్రించిన గోడ పత్రికల ఆవిష్కరణ సందర్భంగా యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వనం సుధాకర్, కుంభం సుకన్య,వి. తుకారాం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి మైదం శెట్టి రమేష్, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రోళ్ళ శ్రీనివాస్, అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఎ ఐ యప్ డి యస్) రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి గార్లు ఈ గోడ ప్రతుల ఆవిష్కరణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి గారు మాట్లాడుతూ నాటి సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం నుంచి అనేక మహత్తర ప్రజా పోరాటాలకు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ గారి నేతృత్వంలో ప్రజా ఉద్యమం నిర్మాణం జరిగింది అని ఫలితంగా వరంగల్ జిల్లా దాని చుట్టూ పక్కల జిల్లాల లో పీడిత ప్రజా ఉద్యమాలు ఎగిసిపడినాయి అని ఆ పోరాటాలే దోపిడీ అసమానతలకు తల వంచకుండా ఆత్మగౌరవం నేర్పాయి అని ఫలితంగా నర్సంపేట ప్రజలు ఓంకార్ గారి ని 5 సార్లు శాసనసభ్యుడిగా గెలిపించిన తీరు అమోఘం అని, కామ్రేడ్ ఓంకార్ గారు శాసనసభ ను ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మలుచుకున్న తీరు, అవినీతి, అక్రమాలపై గర్జించిన తీరు తో ప్రజలే అసెంబ్లీ టైగర్ ఓంకార్ అని నామకరణం చేశారు అని ఆ మహోన్నత నేత తన జీవిత కాలంలో " కమ్యూనిస్టుల - సామాజిక శక్తుల ఐక్యత ద్వారా రాజ్యాధికారం సాధించాలని కృషి చేశారు అని అందుకే కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాల ముగింపు బహిరంగ సభ మే 12 వ తేదీన నర్సంపేట గడ్డ పై యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ కమ్యూనిస్టు, సామాజిక శక్తుల ఐక్యత - ఓంకార్ గారి పాత్ర అంశం తో నిర్వహించటం జరుగుతుంది అని ఈ సభకు యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ గారు, మాజి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కుల్దీప్ సింగ్ గారు, పార్టీ జాతీయ నేత ఢిల్లీ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ శేఖాన్ గారు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. శ్రీను వాసరావు, సిపిఐ (యం యల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు గారు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య గారు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ కన్వీనర్ కామ్రేడ్ విమలక్క గారు, సిపిఐ (యం యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మదు గారు, సిపిఐ (యం యల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, యస్ యు సి ఐ ( సి) రాష్ట్ర కార్యదర్శి మురారి గారు, పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ సభలో పాల్గొని ఉపన్యాసాలు చేస్తారు. ప్రజ సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించటం జరుగుతుంది. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయండి

**ఏఐటీయూసీ రామగుండం నగర మూడో మహాసభలో సిపిఐ-ఏఐటియుసి జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం,కడారి సునీల్ లా పిలుపు**






**పెద్దపల్లి జిల్లా రామగుండం 04/మే/2026(జై భీమ్ న్యూస్)**

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి మూడో మహాసభలు ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో హట్టహాసంగా ఎర్ర తోరణాలతో పండుగ వాతావరణంలో జరిగింది. మహాసభ సూచికశీగా ముందుగా ఏఐటీయూసీ సినియర్ నాయకులు అబ్దుల్ కరీం జెండా ఆవిష్కరణ చేసారు.అమర వీరులకు సంతాపం శనిగరపు చంద్ర శేఖర్ ప్రవేశపెట్టినారు.మౌనం పాటించారు. మహాసభలకు అబ్దుల్ కరీం అధ్యక్షత వహించగా, శనిగరపు చంద్ర శేఖర్ కార్యదర్శి నివేదికా ప్రవేశపెట్టిన అనంతరం సభలో మన ముఖ్య అతిథులుగా సిపిఐ-ఏఐటీయూసీ జిల్లా జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం, కడారి సునీల్,కార్పొరేటర్ మార్కాపూరి సూర్య లు పాల్గొని ప్రసంగిస్తూ కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయాలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. ఇది పారిశ్రామిక ప్రాంతం ఈ కార్మిక క్షేత్రంలో ఉన్న సంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం ఏఐటీయూసీ జెండా అండగా ఉంటుందని పోరాటాలు చేసి తమ హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 24న సుల్తానాబాద్ లో జరిగే ఏఐటీయూసీ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలో బి జె పి మోడీ ప్రభుత్వం అతి క్రూరంగా కార్మిక వర్గాన్ని బజారున పడేసే విదంగా పెట్టుబడి దారులైన ఆదాని, అంబానిలు మరింత సంపన్నులు అయ్యేందుకు 44 కార్మిక చట్టాలను తొలగిస్తామనే ఆలోచనను విరమించుకోవాలని నరేంద్ర మోడీ ఖబర్దార్ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ మహాసభ కార్యక్రమంలో ఏఐటీయూసీ రామగుండం నగర సమితి నాయకులు అబ్దుల్ కరీం,శనిగరపు తిరుమల - చంద్రశేఖర్, యేర్రల లేనిన్ రెడపాక లక్ష్మిన్, నాంసాని శంకర్, వైనాల రవి, కలికోట సతీష్ కుమార్, ఓదెల రమేష్,పులిపాక విజయలక్ష్మి శేఖర్ భోగే వందన పిట్టల అమూల్య పాకాలపాటి నాగమణి శేఖర్ బుర్ర సాయి చరణ్ సకటం రమ్యశ్రీ దాసం సుబ్బరాజు తణుకు సత్యనారాయణ రేణిగుంట్ల పోశం కాంపల్లి రాజయ్య కాసిపేట రాజేశ్వరి జులా లక్ష్మి షేక్ మసూద్ బాల్ రాజ్ ఐలక్క తదితరులు పాలుగోన్నారు.

# పింగళి డిగ్రీ కళాశాలలో డైరీ మరియు పౌల్ట్రీ మేనేజ్మెంట్, బిఎఫ్ యస్ ఐ రెండు నూతన కోర్సులు ప్రారంభం

**లెఫ్టినెంట్ ప్రొ. బి.చంద్రమౌళి**

**వడ్డేపల్లి 04/మే/2026(జై భీమ్ న్యూస్)**




హనుమకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో (అటానమస్) 2026- 27 విద్యా సంవత్సరమునకు గాను కళాశాలలో రెండు కొత్త కోర్సులైన బీకాంలో బి.ఎఫ్. యస్.ఐ (బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్), బియస్సి లో డైరీ మరియు పౌల్ట్రీ మేనేజ్మెంట్ కోర్సులను ఏ ఈ డి పి (అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్")కింద ప్రభుత్వ కళాశాలలో ప్రవేశ పెడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసినాడు. ఈ కోర్సుల యొక్క ముఖ్య ఉద్దేశ్యము విద్యార్థులలో అవసరమైనటువంటి జ్ఞాన వనరులను పెంపొందించడం ఎంప్లాయబులిటీ అవకాశాలను మెరుగుపరచడం, కమ్యూనికేషన్ స్కిల్స్ ను నేర్పించడం, ఇప్పుడు మార్కెట్లో ఉన్నటువంటి కార్పొరేట్ సంస్థలకు కావలసినటువంటి నైపుణ్యాలు నేర్పించడం , విద్యార్థులకు కావలసినటువంటి టెక్నాలజీని అందించడంతో పాటు , మార్కెట్ కనుగుణంగా , కార్పొరేట్ సంస్థలకు కావలసినటువంటి, వాటిని అన్నింటిని దృష్టిలో ఉంచుకొని , కొత్త కోర్సులను ఏ ఈ డి పి క్రింద ప్రవేశ పెట్టడంతోపాటు , అవసరమైన చోట ఉన్నటువంటి డిగ్రీ కోర్సులను రీ డిజైన్ చేసి ఈ విద్యా సంవత్సరం నుండి శిక్షణ ఇప్పించడం జరుగుతుంది . కోర్సు పూర్తి అయిన తర్వాత వెంటనే ఉద్యోగాల్లో చేరే విధంగా శిక్షణ ఉంటుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడుతున్న ఈ కోర్సులు కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రారంభించడం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని విద్యార్థులు వెబ్ ఆప్షన్ లలో ఈ కొత్త కోర్సులకు , కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్ )లో చేరవలసిందిగా విద్యార్థులను కోరినాడు .కళాశాలలో విశాలవంతమైన.లాబరేటరీసౌకర్యాల తోపాటు హాస్టల్ వసతి, ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి, మంచి క్రమశిక్షణ 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల యొక్క పర్యవేక్షణలో , నడుస్తున్న పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చేరవలసిందిగా ప్రిన్సిపల్ కోరినాడు.

# సీపీ చేతుల మీదుగా కోర్టు కానిస్టేబుల్ కు రివార్డ్




**ఆత్మకూర్ / జై భీమ్ న్యూస్ :**

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వంద కిలోల గంజాయి అక్రమ రవాణా పాల్పడుతతూ పోలీసులకు పట్టుబడిన ఐదుగురు నిందితులకు ఇరువై సంవత్సరాల జైలు శిక్ష పడటంలో ప్రతిభ కనబరిచిన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాంపెల్లి ఉమేష్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందిస్తూ నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు లభిస్తుందని సీపీ తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నకిలీ నోట్లను చలామణి చేస్తున్న ఎనిమిది వ్యక్తులు

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము**

**04/మే/2026(జై భీమ్ న్యూస్)**

నకిలీ నోట్లను తయారుచేసి (ప్రింట్ తీసి) మార్కెట్లో చలామణి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను మరియు తెలంగాణలో తక్కువ డబ్బులకు, ఎక్కువ డబ్బులను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి కోరిన వారికి రూపాయలు 500 నోట్ల పరిమాణంలో నల్ల కాగితలను ఇస్తూ మోసాగిస్తున్న ఐదుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్‌ఫోర్స్ మరియు నర్సంపేట పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుల నుండి నకిలీ నోట్లను, అసలు 1,48,000 రూపాయలను మరియు సుమారు 28 లక్షల విలువగల ల్యాప్ టాప్ లు, ప్రింటర్స్, 13 సెల్‌ఫోన్లు మరియు రెండు కార్లులను స్వాధీన పరుచుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులు: 1) శాగంటి కిరణ్, నివాసం: నర్సంపేట; 2) నీరటి శివ, నివాసం: నర్సంపేట మరియు 3) నీరటి రంజిత్, నివాసం: నర్సంపేట, 4) గుడికందుల రవి, నివాసం: నర్సంపేట; 5) పోరిక రాజ్‌కుమార్ ఏ రాజు, నివాసం: ఘన్ పూర్ (ములుగు), 6) తనమాల రాజశేఖర్, నివాసం: వేంసూరు, ఖమ్మం;7) ముదురుకోల యాకంబరం, నివాసం: తాతానగర్, భువనగిరి; 8) చేను సాయికిరణ్, నివాసం: కారకగూడెం(మండలం), కొత్తగూడెం కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, నర్సంపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగ వారు అసలు 100 రూపాయలు నోట్లను ల్యాప్ టాప్ మరియు ప్రింటర్ ద్వారా కలర్ ప్రింట్ తీసి మార్కెట్లో అసలు నోట్లుగా చలామణి చేస్తున్నారని మరియు మిగిలిన ఐదుగురు వ్యక్తులను విచారించగ వారు తెలంగాణ రాష్ట్రంలో తక్కువ డబ్బులకు, ఎక్కువ డబ్బులను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి వారు బాధితులను నమ్మించడానికి, అసలైన 500 రూపాయల కరెన్సీ నోట్లను అయోడిన్ టింక్చర్ ద్రావణంలో ముంచడం ద్వారా వాటిని నల్లగా మార్చి, ఆపై 'హైపో' (సోడియం థయోసల్ఫేట్) ద్రావణంలో ముంచగ, రసాయన చర్య ఫలితంగా వాటి అసలు రూపాన్ని తిరిగి వచ్చేలా చేసి, వారి ప్రణాళిక ప్రకారం, వారు నల్లటి రంగు కాగితాలను కట్టలుగా కట్టి, కోరినవారికి ఇచ్చి, వారు పైన చెప్పిన విదంగా చేసినట్లయితే, అవి అసలు నోట్లలాగా మారుతాయని నమ్మించి, వారి వద్ద నుండి అసలు నోట్లు తీసుకొని పరారు అవుతారు. ఇదే విధంగా వారు గతంలో ఘనపూర్ (ములుగు), మోండా మార్కెట్ (సికింద్రాబాద్), వెంసూర్, కొత్తగూడెం, కె యూ సి మరియు సుబేదారీ పరిధిలో మోసం చేయగా వారిపై కేసులు నమోదు చేసి, జైల్ కు పంపడం జరిగింది. ఈ మద్యకాలంలో వారు తెలంగాణలో చత్రినాక (హైదరాబాద్) మరియు నర్సంపేటలలో మోసం చేసినట్లు తెలిపినారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మదుసూధన్, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబులాల్, నర్సంపేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎఎఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ మరియు నర్సంపేట సిబ్బందిని సిపి అభినందించారు.





## అంబాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ప్రజల డిమాండ్ : పంచాయతీకి వినతి



**హన్మకొండ జిల్లా/అంబాల, 04 మే 2026 (జై భీమ్ న్యూస్):**

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు అనుమతి కల్పించాలని కోరుతూ అంబేద్కర్ సంఘ సభ్యులు, గ్రామ యువత, గ్రామ పెద్దలు కలిసి గ్రామ పంచాయతీ అధికారులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపనకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక విగ్రహ కమిటీ ఏర్పాటు చేసుకునేందుకు కూడా అనుమతి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, గ్రామ అభివృద్ధి, సామాజిక సమానత్వం, అంబేద్కర్ ఆలోచనలను యువతకు చేరవేయడం లక్ష్యంగా ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే సంకల్పంతో ముందుకు వచ్చామని తెలిపారు. గ్రామంలో ఈ విగ్రహం ఏర్పాటు ద్వారా సామాజిక చైతన్యం పెరిగి యువతలో స్ఫూర్తి పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బుక్యా శకుంతల, గ్రామ సర్పంచ్ కుమ్మరి కుమారస్వామికి అధికారికంగా వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఈ కార్యక్రమానికి పంచాయతీ నుంచి కావాల్సిన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన పంచాయతీ అధికారులు ప్రతిపాదనను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అభీష్టాలను గౌరవిస్తూ సామాజిక ఐక్యతకు దోహదపడే విధంగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శకుంతల, సర్పంచ్ కుమ్మరి కుమారస్వామి మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ఒక మంచి కార్యక్రమమని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలని, యువతకు స్ఫూర్తినిచ్చేవిగా ఉంటాయని తెలిపారు. పంచాయతీ పరిధిలో చట్టపరమైన విధానాలను అనుసరించి అవసరమైన అనుమతులు, సహాయ సహకారాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామ పెద్దలు, గ్రామ యువత, నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహ స్థాపన గ్రామానికి గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం సామాజిక న్యాయం, సమానత్వానికి మార్గదర్శకమని తెలిపారు. గ్రామంలో ఈ విగ్రహం ఏర్పాటుతో యువతలో చైతన్యం పెరిగి, సమాజంలో ఐక్యత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ ప్రతినిధులు, గ్రామ యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి హనుమకొండలో మెగా రైతు మేళా


**మూడు రోజులపాటు రైతుల పండుగకు సిద్ధమైన ఆర్ట్స్ కళాశాల మైదానం**



**హన్మకొండ, 04 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు ఉత్సవాల సందర్భంగా మే 5, 6, 7 తేదీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ఈ మెగా రైతు మేళాను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ మేళాను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. ఆయనతో పాటు ఇతర మంత్రులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు మేళా ప్రారంభం కానుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతులు ఈ మేళాలో పాల్గొననున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగు సాంకేతికత, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై వ్యవసాయ శాఖ అధికారులు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు రైతులకు వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 స్టాళ్లు ఏర్పాటు చేసి, వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, పద్ధతులపై ప్రదర్శనలు నిర్వహించనున్నారు. రైతులు సౌకర్యవంతంగా పాల్గొనేలా టెంట్లు, కుర్చీలు, ఫ్యాన్లు, భోజన సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టారు. డిజిటల్ మాధ్యమాల ద్వారా కూడా రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ మేళాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండలక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం, పీవీ నరసింహరావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం వంటి ప్రముఖ సంస్థల సహకారంతో సాంకేతిక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మెగా రైతు మేళా ఏర్పాట్లను రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, హాకా మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరిశీలించారు. సభా వేదిక, స్టాళ్లు, భద్రత, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ మెగా రైతు మేళా రైతులకు జ్ఞానం, సాంకేతికత, నూతన అవకాశాలను అందించే వేదికగా నిలుస్తుందని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులు, నైపుణ్యాలను ప్రదర్శించుకునే అవకాశం కల్పించడంతో పాటు పరస్పర అనుభవాలను పంచుకునే వేదికగా కూడా ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్చుకొని తమ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎండి వాజిద్ అలీతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ సత్య శారద





**వరంగల్ జిల్లా/ గీసుగొండ, 04 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గీసుగొండ మండలం కోనాయిమాకుల గ్రామంలోని రైతు వేదికలో 'రైతు వారోత్సవం' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై, రైతు వారోత్సవాలను మే 4 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధియే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను రైతులు అందిపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతు వేదికలు రైతులకు సమాచార మార్పిడి కేంద్రాలుగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి రైతు భూసార పరీక్షా నివేదిక ఆధారంగా ఎరువుల వినియోగాన్ని చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రధాన శాస్త్రవేత్త ఎ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, యూరియాను సిఫారసు మేరకు మాత్రమే వినియోగించాలని, పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచి భూమి సారాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. శాస్త్రవేత్త బి. మాధవి వరి రకాల ఎంపిక, సాగునీటి పొదుపు పద్ధతులు, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ, రసాయనిక ఎరువులు, పురుగు మందులను విచక్షణారహితంగా వాడకుండా సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ రైతు వారోత్సవ కార్యక్రమంలో డీసీఓ నీరజ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, గీసుగొండ తహసీల్దార్ రియాజుద్దీన్, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా. ఎం. బాలకృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి పి. శ్రీపతి, ఇరిగేషన్ ఈఈ ప్రశాంతి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, వీఏఎస్ శ్రీనివాస్, కోనాయిమాకుల సర్పంచ్ వి. రాజు, మరియపురం సర్పంచ్ అర్పిత, బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు తన్మయి, షేక్ తస్లీమా, అధిక సంఖ్యలో అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.


### జేఈఈ మెయిన్స్ టాపర్లను అభినందించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ పరీక్షలో 100 పర్సంటైల్ సాధించి టాపర్లుగా నిలిచిన నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు నిన్న రాత్రి ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వివరాల్లోకి వెళ్తే, నారాయణ విద్యాసంస్థల్లో చదివి 100 పర్సంటైల్ సాధించిన మహిత్ ఆంధ్రప్రదేశ్‌లో టాపర్‌గా నిలిచారు. అలాగే తెలంగాణ నుంచి సాయి రిత్విక్‌రెడ్డి, మహేశ్వరి, భవితేష్‌రెడ్డి టాపర్లుగా నిలిచారు. ఈ విద్యార్థులతో పాటు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు కె. పునీత్, గంటా రవితేజ, పి. సింధూర, శరణి కూడా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు మరింత చేరువలో గ్రీవెన్స్

**ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం**




**హన్మకొండ, 04 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో డివిజనల్ స్థాయిలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో, హనుమకొండ జిల్లాలోని హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. హనుమకొండ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 10 దరఖాస్తులు అందగా, పరకాల ఆర్డీవో కార్యాలయంలో 27 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టారు. అధికారుల స్పందనతో ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసుకునే అవకాశం లభించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రూ.లక్ష లంచం తీసుకుంటూ జూనియర్ అసిస్టెంట్ అరెస్ట్

**ఏసీబీ దాడిలో పట్టుబడి అవినీతి వెలుగులోకి**

**హైద్రాబాద్, 04 మే 2026 (జై భీమ్ న్యూస్)**




అవినీతి నిర్మూలనలో భాగంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరో అధికారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. బోరబండ జీహెచ్ఎంసీ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీలత లంచం తీసుకుంటూ పట్టుబడింది. వివరాల ప్రకారం, ఇంటి నిర్మాణ అనుమతి ఫైల్ క్లియర్ చేయడానికి బాధితుడి నుంచి శ్రీలత మొత్తం రూ.5 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, వారు పన్నిన ఉచ్చులో భాగంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మొదటి విడతగా రూ.1 లక్ష లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ ఘటనతో జీహెచ్ఎంసీ పరిధిలో అవినీతి మళ్లీ వెలుగులోకి రావడంతో ప్రజల్లో చర్చనీయాంశమైంది. అధికారులు హెచ్చరిస్తూ, ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని సంప్రదించాలని సూచించారు. అవినీతి అధికారులపై ఏసీబీ చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# చట్ట విరుద్ధ స్కానింగ్, అబార్షన్‌లపై కఠిన చర్యలు

డిఎంహెచ్ఓ అప్పయ్య

**హన్మకొండ, 04 మే 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో లింగ వివక్షను అరికట్టడం, గర్భసంచారణ చట్టాల అమలును కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య పేర్కొన్నారు. ఈ మేరకు హనుమకొండ కలెక్టరేట్‌లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి పీసీ అండ్ పి.ఎన్.డి.టి అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నిర్వహించిన తనిఖీలు, జారీ చేసిన నోటీసులు, లింగ నిష్పత్తి పరిస్థితులపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. అనుమానాస్పద కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఆకస్మిక తనిఖీలను మరింత పెంచాలని సభ్యులకు సూచించారు. ఇప్పటికే ఆడబిడ్డ ఉన్న దంపతులకు అవగాహన కల్పించడం ద్వారా లింగ వివక్షను తగ్గించవచ్చని తెలిపారు. పీసీ అండ్ పి.ఎన్.డి.టి, ఎంటిపి చట్టాల నిబంధనలను ప్రతి వైద్యుడు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించిన ఆయన, చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, ఆన్‌లైన్



మరియు ఆఫ్‌లైన్ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత వైద్యులదేనని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ, అక్రమ గర్భసంచారణలు నిర్వహిస్తున్న ఆసుపత్రులు లేదా ఇళ్లలో స్కానింగ్ యంత్రాలు వినియోగిస్తున్నారనే అనుమానం ఉన్నట్లయితే 6300030940 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎంటిపి కిట్లు విక్రయించే మెడికల్ షాపులు ప్రిస్క్రిప్షన్ వివరాలతో పాటు వైద్యుల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మల, డాక్టర్ కవిత, సభ్యులు పి. రేవతి దేవి, డాక్టర్ రూబీనా, లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈవో తాళ్లూరి లత, డాన్ బోస్కో సంస్థ ప్రతినిధి ఈ. రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎస్.ఓ ప్రసన్న కుమార్, హెల్త్ సూపర్వైజర్ పద్మజ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి ఊతం

కలెక్టరేట్‌లో చల్లని తాగునీటి ప్లాంట్ ప్రారంభం



**వరంగల్, 04 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల దాహార్తిని తీర్చేందుకు సీనియర్ సిటిజన్ ఫోరం ముందుకొచ్చింది. ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో స్టెయిన్‌లెస్ స్టీల్‌తో రూపొందించిన చల్లని తాగునీటి వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నందున వారికి తాగునీటి సదుపాయం కల్పించడం చాలా అవసరమని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ ఫోరం అందించిన ఈ వాటర్ ప్లాంట్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మంది సంస్థలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు కడారి శ్రీనివాస్, సభ్యులు కూరాకుల భారతి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఫోరం సభ్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో మే 6న ప్రాంగణ నియామకాలు



**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**


కాకతీయ విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మే 6వ తేదీ (బుధవారం) ఉదయం ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నట్లు ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు తెలిపారు. విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ విభాగంలో ఈ నియామక ప్రక్రియ జరుగనుండగా, హైదరాబాద్‌కు చెందిన అనలిస్ ల్యాబ్ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ నియామకాలకు పీజీ బయోటెక్నాలజీ, పీజీ మైక్రోబయాలజీ, డిగ్రీ బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, పీజీ కెమిస్ట్రీ , బి.ఫార్మసీ విభాగాల ఫ్రెషర్స్ అర్హులని వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కెరీర్‌కు బలమైన పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి , రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అలాగే డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ టి. శాస్త్రి, డాక్టర్ కే. సుజాత తదితరులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్లేస్‌మెంట్ సెల్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఈ నెల 10న హాసన్‌పర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**హాసన్‌పర్తి, 04 మే 2026 (జై భీమ్ న్యూస్)**

హాసన్‌పర్తి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎస్ఎస్‌సీ 1989-90 బ్యాచ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరాన్ని యశోద హాస్పిటల్ సహకారంతో మే 10, 2026 ఆదివారం ఉదయం 8:30 గంటలకు జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి హాజరుకానుండగా, అతిథిగా హాసన్‌పర్తి సీఐ వట్టే చేరాలు పాల్గొననున్నారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణుల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించబడనున్నాయి. ముఖ్యంగా కంటి సంబంధిత పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య సేవలను పొందాలని నిర్వాహకులు కోరారు.




## పింగళి డిగ్రీ కళాశాలలో డైరీ , పౌల్ట్రీ మేనేజ్మెంట్, బిఎఫ్ యస్ ఐ రెండు నూతన కోర్సులు ప్రారంభం

లెఫ్టినెంట్ ప్రొ. బి.చంద్రమౌళి






**వడ్డేపల్లి / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో (అటానమస్) 2026- 27 విద్యా సంవత్సరమునకు గాను కళాశాలలో రెండు కొత్త కోర్సులైన బీకాంలో బి.ఎఫ్. యస్.ఐ (బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్), బియస్సి లో డైరీ మరియు పౌల్ట్రీ మేనేజ్మెంట్ కోర్సులను ఏ ఈ డి పి (అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్")కింద ప్రభుత్వ కళాశాలలో ప్రవేశ పెడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసినాడు. ఈ కోర్సుల యొక్క ముఖ్య ఉద్దేశ్యము విద్యార్థులలో అవసరమైనటువంటి జ్ఞాన వనరులను పెంపొందించడం ఎంప్లాయబులిటీ అవకాశాలను మెరుగుపరచడం, కమ్యూనికేషన్ స్కిల్స్ ను నేర్పించడం, ఇప్పుడు మార్కెట్లో ఉన్నటువంటి కార్పొరేట్ సంస్థలకు కావలసినటువంటి నైపుణ్యాలు నేర్పించడం , విద్యార్థులకు కావలసినటువంటి టెక్నాలజీని అందించడంతో పాటు , మార్కెట్ కనుగుణంగా , కార్పొరేట్ సంస్థలకు కావలసినటువంటి, వాటిని అన్నింటిని దృష్టిలో ఉంచుకొని , కొత్త కోర్సులను ఏ ఈ డి పి క్రింద ప్రవేశ పెట్టడంతోపాటు , అవసరమైన చోట ఉన్నటువంటి డిగ్రీ కోర్సులను రీ డిజైన్ చేసి ఈ విద్యా సంవత్సరం నుండి శిక్షణ ఇప్పించడం జరుగుతుంది . కోర్సు పూర్తి అయిన తర్వాత వెంటనే ఉద్యోగాల్లో చేరే విధంగా శిక్షణ ఉంటుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడుతున్న ఈ కోర్సులు కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రారంభించడం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని విద్యార్థులు వెబ్ ఆప్షన్ లలో ఈ కొత్త కోర్సులకు , కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్ )లో చేరవలసిందిగా విద్యార్థులను కోరినాడు. కళాశాలలో విశాలవంతమైన లాబరేటరీసౌకర్యాల తోపాటు హాస్టల్ వసతి, ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి, మంచి క్రమశిక్షణ 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల యొక్క పర్యవేక్షణలో , నడుస్తున్న పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చేరవలసిందిగా ప్రిన్సిపల్ కోరినాడు.

## చర్లపల్లి-అనకాపల్లి మధ్య వీక్లీ స్పెషల్ ట్రైన్

చర్లపల్లి - అనకాపల్లి మధ్య కొత్త వీక్లీ ఏసీ ఎక్స్‌ప్రెస్
ప్రతి గురువారం చర్లపల్లి నుంచి అనకాపల్లికి
ప్రతి శనివారం అనకాపల్లి నుంచి చర్లపల్లికి ఈ ప్రత్యేక వీక్లీ ట్రైన్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే వారికి దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లోని చర్లపల్లి టెర్మినల్ నుంచి ఏపీలోని అనకాపల్లికి కొత్త వీక్లీ ఏసీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రత్యేక ట్రైన్ ప్రతి గురువారం చర్లపల్లి నుంచి రాత్రి 10 గంటలకు బయలుదేరి శుక్రవారం ఉదయం 11 గంటలకు అనకాపల్లి చేరుకుంటుంది. తిరిగి శనివారం ఉదయం 6.40 గంటలకు అనకాపల్లిలో బయలుదేరి, అర్ధరాత్రి 12 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది.



## మడిపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**హాసన్ పర్తి, 04 మే 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హాసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో హాసిని టిఫిన్ సెంటర్ యజమాని వెలుదండి నిరంజన్ సమక్షంలో సోమవారం (04-05-2026) త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి -- ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభ్యులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి భగవద్గీతతో పాటు అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాలను పంపిణీ చేస్తూ ప్రజలకు ఆధ్యాత్మిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భగవద్గీతలోని కర్మయోగం, భక్తియోగం, బ్రహ్మయోగం వంటి దైవ మార్గాలను ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. త్రైత సిద్ధాంతం ప్రకారం మనిషి శరీరంలో జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల భావనను అర్థం చేసుకోవడం ద్వారా కర్మ బంధనాల నుండి విముక్తి పొంది మోక్షాన్ని సాధించవచ్చని వివరించారు. అలాగే, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానంలో తాడిపత్రి ప్రబోధాశ్రమం ప్రాముఖ్యతను ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేస్తూ, అక్కడి నుండి వెలువడిన త్రైత సిద్ధాంతం విశిష్టమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి, సభ్యులు గోపికృష్ణ, సతీష్ చారి, రామస్వామి, రమేష్ చారి, రాహుల్, శ్రవణ్, అభిరామ్, సిద్ధార్థ, పద్మ, ప్రియాంక, జ్యోతి, సరిత, అద్వితీయ తదితరులు పాల్గొన్నారు.

## పనిలో నిర్లక్ష్యం: రికార్డ్ అసిస్టెంట్ సస్పెండ్

**పెద్దపల్లి, 04 మే 2026 (జై భీమ్ న్యూస్)**

పనిలో నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ కె. చిరంజీవిపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంది. విధులకు తరచుగా గైర్హాజరు కావడం, కార్యాలయ పనులపై సరైన దృష్టి పెట్టకపోవడం, పైగా అధికారులు పలుమార్లు సంప్రదించినప్పటికీ ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం వంటి అంశాలు ఆయనపై నమోదయ్యాయి. ఇదే కాకుండా, అధికారికంగా జారీ చేసిన మెమోలను కూడా స్వీకరించకుండా ఉండడం, తన బాధ్యతల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వంటి విషయాలు వెలుగులోకి రావడంతో తహసీల్దార్ వాసంతి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం కలెక్టర్ వెంటనే చర్యలు చేపట్టి, సంబంధిత రికార్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని, ఈ కాలంలో ఆయన సంబంధిత హెడ్క్వార్టర్‌ను వీడరాదని ఆదేశాల్లో స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను కచ్చితంగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా అధికారులు హెచ్చరించారు.



# గాయంతో హార్దిక్ ఔట్.. ముంబై కెప్టెన్ గా సూర్య... లక్నోతో మ్యాచ్

**లక్నోతో మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై**

**వెన్నునొప్పి కారణంగా దూరమైన కెప్టెన్ హార్దిక్ పాండ్యా**

**ముంబై కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన సూర్యకుమార్ యాదవ్**

**ఇంపాక్ట్ సబ్స్ జాబితాలో రోహిత్ శర్మ.. జట్టులోకి కార్బిన్ బాష్**

**లక్నో తరఫున అక్షత్ రఘువంశీ అరంగేట్రం**

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడుతున్న ముంబై ఇండియన్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వెన్నునొప్పి (బ్యాక్ స్పాజమ్) కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో, అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. టాస్ గెలిచిన సూర్యకుమార్ వెంటనే ఫీల్డింగ్ ఎంచుకున్నాడు.వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం, రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సూర్యకుమార్ తెలిపాడు. ట్రెంట్ బౌల్ట్ స్థానంలో కార్బిన్ బాష్ జట్టులోకి రాగా, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగనున్నాడు. తాము ఈ సీజన్‌లో అభిమానులను, జట్టు యజమానిని నిరాశపరిచామని, మిగిలిన మ్యాచ్‌లలో అత్యుత్తమ ప్రదర్శన చేసి వారికి సంతోషాన్ని పంచుతామని లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. తాము టాస్ గెలిచినా బౌలింగే ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. లక్నో జట్టులో మూడు మార్పులు జరిగాయి. జోష్ ఇంగ్లిస్ జట్టులోకి రాగా, యువ ఆటగాడు అక్షత్ రఘువంశీ అరంగేట్రం చేస్తున్నాడు.లక్నో సూపర్ జెయింట్స్: మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్‌రమ్, రిషభ్ పంత్ (కెప్టెన్/వికెట్ కీపర్), జోష్ ఇంగ్లిస్, నికోలస్ పూరన్, అక్షత్ రఘువంశీ, హిమ్మత్ సింగ్, మహ్మద్ షమీ, మొహ్సిన్ ఖాన్, అవేష్ ఖాన్, ప్రిన్స్ యాదవ్.

ఇంపాక్ట్ సబ్స్: మణిమారన్ సిద్ధార్థ్, దిగ్వేష్ సింగ్ రాఠీ, మయాంక్ యాదవ్, షాబాజ్ అహ్మద్, అబ్దుల్ సమద్.

ముంబై ఇండియన్స్: ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, విల్ జాక్స్, రాజ్ బావా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, ఏఎం ఘజన్‌ఫర్, రఘు శర్మ. ఇంపాక్ట్ సబ్స్: రోహిత్ శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మింజ్, శార్దూల్ ఠాకూర్, ట్రెంట్ బౌల్ట్.



# ఐపీఎల్‌లో నమ్మలేని ఘటన.. మార్క్ వుడ్‌కు ఓనర్ వింత ఆఫర్!

**ఐపీఎల్‌లో తనకో వింత అనుభవం ఎదురైందన్న మార్క్ వుడ్**


**తీవ్ర జ్వరంతో బాధపడుతున్నా మ్యాచ్ ఆడమన్న ఓనర్**

**ప్రైవేట్ ఫ్లైట్ పంపిస్తానంటూ నమ్మలేని ఆఫర్ ఇచ్చారని వెల్లడి**

**ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ ప్రతిపాదన తిరస్కరించినట్టు వెల్లడి**

**బీబీసీ పాడ్‌కాస్ట్‌లో ఈ ఆశ్చర్యకరమైన విషయాన్ని పంచుకున్న ఇంగ్లండ్ పేసర్**

ఐపీఎల్ గురించి ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టాడు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ఒక ఫ్రాంచైజీ యజమాని మ్యాచ్ ఆడేందుకు తనను ప్రైవేట్ విమానంలో పంపిస్తానని ఆఫర్ చేశాడని వెల్లడించాడు. ఇటీవల బీబీసీకి చెందిన 'స్ట్రాటజిక్ టైమౌట్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ వుడ్ ఈ ఆశ్చర్యకరమైన అనుభవాన్ని పంచుకున్నాడు.ఒక ఐపీఎల్ సీజన్‌లో ఐదు మ్యాచ్‌ల తర్వాత తనకు తీవ్రమైన జ్వరం వచ్చిందని, కనీసం మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్నానని మార్క్ వుడ్ తెలిపాడు. "ప్రతి అరగంటకు ఒకసారి డాక్టర్ నా గదికి వచ్చి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేవారు. ఆ సమయంలో ఫ్రాంచైజీ యజమాని ఫోన్ చేసి 'ఎలా ఉంది? ఆడేందుకు సిద్ధంగా ఉన్నావా?' అని అడిగారు. నేను ఏమీ తినలేదని, తాగలేదని, మంచం మీద నుంచి లేవలేకపోతున్నానని చెప్పాను. దానికి ఆయన, 'మరో డాక్టర్‌ను పిలిపిద్దాం, అన్నీ చూసుకుందాం' అన్నారు" అని వుడ్ వివరించాడు. ఆ మరుసటి రోజు యజమాని మళ్లీ ఫోన్ చేసి, "నేను ఒక ప్రైవేట్ విమానం పంపిస్తాను. నువ్వు అందులో వచ్చి మ్యాచ్ ఆడు. ఆ తర్వాత వెంటనే అదే విమానంలో నిన్ను తిరిగి నీ బెడ్ దగ్గరికి పంపిస్తాను" అని చెప్పినట్టు వుడ్ వెల్లడించాడు. ఆ ప్రతిపాదనకు తాను కూడా కాసేపు టెంప్ట్ అయ్యానని, తన తండ్రితో కూడా చర్చించానని, కానీ చివరికి ఆరోగ్యం దృష్ట్యా ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పాడు. అయితే, ఆ ఫ్రాంచైజీ యజమాని ఎవరనే విషయాన్ని మాత్రం వుడ్ బయటపెట్టలేదు. మార్క్ వుడ్ తన ఐపీఎల్ కెరీర్‌లో 2018లో చెన్నై సూపర్ కింగ్స్, 2023లో లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. లక్నో తరఫున కేవలం 4 మ్యాచ్‌లలోనే 11 వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు.



# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు... రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

**ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ**

**సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ**

**జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**

**10 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పథకానికి ఎసరు పెడుతున్నారని విమర్శ**

**విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని వన్-టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని కేటీఆర్ హెచ్చరించారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి. లేదంటే 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం. ఇప్పటికే రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. దీనికి విద్యార్థుల ఆగ్రహం కూడా తోడైతే ముఖ్యమంత్రి, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుంది" అని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు.

# కరీంనగర్‌లో దొంగల బీభత్సం

**కొన్ని నిమిషాల ముందు తాను అదే ప్రాంతంలో ఉన్నానన్న బండి సంజయ్**

**కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో కాల్పుల ఘటన**

**దోపిడీ యత్నాన్ని అడ్డుకోవడంతో సిబ్బందిపై దుండగుల దాడి**

**ఈ ఘటనలో సేల్స్ మేనేజర్ సహా పలువురు ఉద్యోగులకు గాయాలు**

**ఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి**

**నిందితుల కోసం పోలీసుల గాలింపు, సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

కరీంనగర్‌లోని పీఎంజే జువెలర్స్‌లో జరిగిన కాల్పుల ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన కొన్ని నిమిషాల ముందే తాను అదే ప్రాంతంలో ఉన్నానని, తన కార్యాలయానికి సమీపంలోనే ఈ ఘటన జరగడం బాధాకరమని ఆయన అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని కరీంనగర్ ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, ఐదుగురు సాయుధ దుండగులు కస్టమర్ల రూపంలో జువెలరీ షాపులోకి ప్రవేశించారు. బంగారు ఆభరణాలు చూపించమని కోరారు. సిబ్బంది నగలు బయటికి తీయగానే, తుపాకులతో బెదిరించి దోపిడీకి యత్నించారు. సిబ్బంది ప్రతిఘటించడంతో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో సేల్స్ మేనేజర్‌తో పాటు ఇతర ఉద్యోగులు గాయపడ్డారు. గాయపడిన సిబ్బందిని, పోలీసు అధికారులను కలిసి వివరాలు తెలుసుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు. క్షతగాత్రులకు ప్రాణాపాయం లేదని, మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ పోలీసులు తక్షణమే స్పందించారని, పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో నిందితుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారని వివరించారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, నిందితులను పోలీసులు త్వరలోనే పట్టుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## తమిళనాట విజయ్ పొలిటికల్ ఎంట్రీ అదుర్స్.. అభినందనలు తెలిపిన నాని, సాయి తేజ్, శర్వానంద్




తమిళ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ అధినేత విజయ్ రాజకీయాల్లోనూ హీరోగా నిలుస్తున్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ ఊహించని రీతిలో ప్రభంజనం సృష్టిస్తోంది. మొత్తం 234 స్థానాలున్న తమిళనాట, టీవీకే పార్టీ ఏకంగా 110 నియోజకవర్గాల్లో ఆధిక్యంలో దూసుకుపోతోంది. దీంతో విజయ్ తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైంది. ఈ చారిత్రక విజయంపై టాలీవుడ్ హీరోలు నాని, సాయి ధరమ్ తేజ్, శర్వానంద్ సహా పలువురు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.

మొదట సందేహించారు.. ఇప్పుడు కిరీటం పెట్టారు!

విజయ్ విజయంపై హీరో నాని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. "అభినందనలు విజయ్ సర్. మొదట సందేహించారు. ఇప్పుడు కిరీటం పెట్టారు. ఇది మా ఇంట్లో జరిగింది. ఇప్పుడు పక్కింట్లోనూ జరుగుతోంది. అండర్‌డాగ్ గెలవడం ఎప్పుడూ సినిమా లాంటిదే (లేదా రాజకీయమా అనాలా?). తమిళనాడు ప్రజలు తమ నిర్ణయాన్ని స్పష్టం చేశారు. వారికి మంచి జరగాలని ఆశిస్తున్నాను" అని పోస్ట్ చేశారు.

విజిల్ పోడు.. విజయ్ అన్నా!

మెగా హీరో సాయి దుర్గా తేజ్ కూడా విజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. "విజిల్ పోడు..! విజయ్ అన్నా, ఇది మీ ఉద్దేశాన్ని, అద్భుతమైన పనిని చాటిచెప్పే గొప్ప విజయం. ఒక నటుడు, చెప్పాలంటే ఒక దేవుడు... ప్రజాభిమానంతో అందరినీ తప్పు అని నిరూపిస్తే ఆ కిక్కే వేరు. ముఖ్యంగా దక్షిణాదిలో ఇది సాధారణమే. తమిళనాడు ప్రజలు భారీ సంఖ్యలో తీర్పు ఇచ్చారు. అందరూ ఎదురుచూస్తున్న మార్పును మీరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ ఘన విజయానికి హృదయపూర్వక అభినందనలు" అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు.

నేను ముందే చెప్పాను..

మరో టాలీవుడ్ హీరో శర్వానంద్ సైతం విజయ్‌ను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. "నేను ముందే చెప్పాను. కొన్ని ప్రయాణాలు అంతకంటే గొప్ప వాటి కోసమే జరుగుతాయి. ఈ కీలకమైన ఘట్టంలో విజయ్ సర్‌కు నా అభినందనలు. సినిమా నుంచి నాయకత్వం వరకు, మీరు కోట్లాది మంది నమ్మకాన్ని గెలుచుకున్నారు. ముందున్న ప్రయాణానికి మీకు మరింత శక్తి చేకూరాలని ఆశిస్తున్నాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, తొలి ప్రయత్నంలోనే అసాధారణ విజయంవైపు అడుగులు వేస్తుండటం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## త్రిషకు బర్త్‌డే విషెస్ తెలిపిన సమంత

**"నువ్వో అద్భుత శక్తి" అంటూ త్రిషకు సమంత పుట్టినరోజు శుభాకాంక్షలు**

**పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న త్రిష**

**'విశ్వంభర' చిత్రం నుంచి త్రిష 'అవని' ఫస్ట్ లుక్ విడుదల**

దక్షిణాది స్టార్ హీరోయిన్ త్రిష సోమవారం తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమెకు తోటి నటీనటులు, అభిమానుల నుంచి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రముఖ నటి సమంత రూత్ ప్రభు.. త్రిషను 'అద్భుత శక్తి' అంటూ ప్రశంసిస్తూ ప్రత్యేకంగా విషెస్ తెలిపారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో, "హ్యాపీ బర్త్‌డే త్రిష. నువ్వు ఎదుగుతున్న తీరు, నిలబడుతున్న విధానం చూస్తుంటే అద్భుతంగా ఉంది. ఎప్పటికప్పుడు శక్తి పుంజుకుంటూ ఓ అద్భుత శక్తిగా నిలుస్తున్నావు" అని సమంత పేర్కొన్నారు.మరోవైపు, త్రిష తన పుట్టినరోజును పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇదే సమయంలో ఆమె నటిస్తున్న మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' చిత్రం నుంచి చిత్ర యూనిట్ ఆమెకు బర్త్ డే గిఫ్ట్ ఇచ్చింది. ఈ సినిమాలోని ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న యూవీ క్రియేషన్స్, తమ ఎక్స్ ఖాతాలో పోస్టర్‌ను విడుదల చేస్తూ, "టీమ్ విశ్వంభర తరఫున అందమైన త్రిషకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ చిత్రంలో ఆమె పోషిస్తున్న 'అవని' పాత్ర ఎంతో ఆకర్షణీయంగా, ప్రకాశవంతంగా ఉంటుంది" అని పేర్కొంది.'బింబిసార' చిత్రంతో సంచలన విజయం సాధించిన దర్శకుడు వశిష్టకు 'విశ్వంభర' ఒక డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. చోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో, నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. పురాణం, భావోద్వేగాలు, అద్భుతమైన విజువల్స్ కలబోతగా ఈ సినిమా ఉండనుంది.





## మద్యం అలవాటుపై జాన్వీ వ్యాఖ్యల వక్రీకరణ: మీడియా సంస్థలపై నటి టీమ్ ఫైర్!

**జాన్వీకి మద్యం అలవాటు ఉందనే విధంగా కథనాలు**

**మద్యంపై అవగాహన కల్పించేందుకే జాన్వి ఆ కార్యక్రమంలో భాగస్వామి అయిందన్న టీమ్**

**అవాస్తవాలను ప్రచారం చేయవద్దని హితవు**

యువ నటి జాన్వీ కపూర్ ఇటీవల ఒక పాడ్‌క్యాస్ట్ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి పంచుకున్న విషయాలను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా వక్రీకరించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం వ్యసనంపై అవగాహన కల్పించే 'ఆఫ్ ది రాక్స్', 'అమహా' సంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో జాన్వీ పాల్గొని, జీవితంలోని ఒడిదుడుకులపై మాట్లాడారు. అయితే, ఆమె మాటలను సందర్భం లేకుండా ప్రచారం చేస్తూ జాన్వీకి మద్యం అలవాటు ఉందనే అర్థం వచ్చేలా కథనాలు రాయడంపై ఆమె వ్యక్తిగత టీమ్ స్పందించింది. ఆయా కథనాలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, జాన్వీ కేవలం అవగాహన కోసమే ఆ కార్యక్రమంలో భాగమయ్యారని సదరు పాడ్‌క్యాస్ట్ సంస్థలు కూడా స్పష్టం చేశాయని టీమ్ వెల్లడించింది. తన అనుభవాల వెనక ఉన్న అసలు ఉద్దేశాన్ని పక్కన పెట్టి అవాస్తవాలను వైరల్ చేయడం బాధాకరమని పేర్కొంది. సదరు పాడ్‌క్యాస్ట్ సంస్థలు విడుదల చేసిన నోట్‌ను జాన్వీ తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. "వాస్తవాలు తెలుసుకోండి.. అవాస్తవాలను ప్రచారం చేయకండి" అంటూ ఆమె ఘాటుగా సమాధానమిచ్చారు. ప్రస్తుతం జాన్వీ తెలుగులో 'పెద్ది' సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్నారు.